
మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
శుక్రవారం, 04, సెప్టెంబర్, 2026
తెలుగు డైలీ
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

## జీఎస్ఎల్వీ-ఎఫ్17
# రాకెట్ ప్రయోగం విజయవంతం



● జియోసింక్రోనస్ కక్ష్యలోకి

**దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్**

**శ్రీహరికోట:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన +ూాం-ఖీ17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం జూూా-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది.రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువజామున 2గంటల 55నిమిషాలకు +ూాం-ఖీ17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం జూూా-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్ను చేపట్టింది. +ూాం సిరీస్లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల బరువు ఉన్న జూూా-05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది.

## సీఎం రేవంత్ రెడ్డి
# భద్రతా వివరాలు లీక్

● సైబర్ క్రైమ్ ఠాణాలో కేసు నమోదు

● ముఖ్యమంత్రి రహస్య వివరాలను ఎక్స్లో పోస్టు చేసిన తెలుగు స్క్రైబ్


● జడ్ ప్లస్ కేటగిరీ భద్రత, అత్యంత రహస్య సమాచారం లీక్

● సీఎం ప్రధాన భద్రతాధికారి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు



**ఢిల్లీ:** సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన భద్రత, బందోబస్తుకు సంబంధించి అత్యంత రహస్య వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్టు చేసినందుకు తెలుగు స్క్రైబ్ ఖాతా నిర్వాహకులపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ముఖ్యమంత్రి ప్రధాన భద్రతాధికారి (సీఎస్వో) కేబీ ఫ్రాంక్లిన్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేశారు. జులై 14న హైదరాబాద్లోని ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్?లో ఇదే ఫిర్యాదుతో కేసు నమో దవ్వగా, హైదరాబాద్ నగర అడిషనల్ కమిషనర్(క్రైమ్స్) ఆదేశాలతో సైబర్ క్రైమ్కు బదిలీ చేసి రీ రిజిస్టర్ చేశారు. ఫిర్యాదులోని వివరాలివీ : ముఖ్యమంత్రి జడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీకి సంబంధించి అత్యంత రహస్య సమాచారాన్ని తెలుగు స్క్రైబ్ ఎక్స్ అనే సోషల్ మీడియా అకౌంట్? ఎక్స్?లో బహిర్గతం చేసినట్లు గుర్తించామని ఫిర్యాదులో ఆ భద్రతాధికారి పేర్కొన్నారు. జూన్ 13న సీఎం ఢిల్లీ పర్యటన, నిమిషాల వారీగా షెడ్యూల్, బందోబస్తు ఏర్పాట్ల గురించి ఢిల్లీ పోలీస్ జాయింట్ కమిషనర్, అక్కడి ప్రభుత్వ అధికారిక తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్, రాజీవ్? గాంధీ ఇంటర్నేషనల్? ఎయిర్పోర్టు, డీజీపీ సహా కొందరు అధికారులకు వైర్లెస్గా మెసేజ్ పంపించినట్లు చెప్పారు. జడ్ ప్లస్ స్థాయికి అనుగుణంగా స్పెషల్?గా భద్రతా ఏర్పాట్లు చేయాలని సీఎం బ్లడ్ గ్రూపు, ప్రధాన భద్రతాధికారి ఫోన్ నంబర్లను ఆ మెసేజ్?లో పేర్కొన్నట్లు ఫ్రాంక్లిన్ పేర్కొన్నారు.పర్యటన కొనసాగుతుండగానే బయటకు వివరాలు : ఈ విషయాలను తెలుగు స్క్రైబ్ తన ఎక్స్ హ్యాండిల్లో పోస్టు చేయడంతో భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు, ఇతర వివరాలు ముఖ్యమంత్రి పర్యటన కొనసాగుతుండగానే బయటకు వచ్చాయని, వైర్లెస్ సందేశం బహిరంగంగా వెలువరించడానికి నిబంధనల ప్రకారం అనుమతి లేదని స్పష్టం చేశారు. అధికారుల్లోనే ఎవరో ఒకరు అక్రమంగా సోషల్ మీడియా అకౌంట్?కు వివరాలు పంపినట్లు తెలుస్తోందని, ఈ వ్యవహారంపై ముమ్మర దర్యాప్తు జరిపి తగిన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సమ్మక్క-సారక్క బ్యారేజీకి ఛత్తీస్గఢ్
# ఎన్వోసీ కోరిన మంత్రి ఉత్తమ్




**ఢిల్లీ, సెప్టెంబర్ 4:** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈరోజు(శుక్రవారం) ఢిల్లీలో ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయిని మంత్రి కలిశారు. సమ్మక్క-సారక్క బ్యారేజీకి ఛత్తీస్గఢ్ ఎన్వోసీ ఇవ్వాల్సిందిగా కోరారు. బ్యారేజీ ముంపు పరిధిలోని భూములు, ఇళ్లకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా హామీ ఇచ్చారు. ఛత్తీస్గఢ్ ప్రభుత్వం చీూజ ఇస్తే బ్యారేజీలో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. సమక్క-సారక్క బ్యారేజీ ద్వారా మొత్తం 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రామప్ప-పాకాల లింక్ కెనాల్ కింద 30 వేల ఎకరాలకు కొత్త ఆయకట్టు అందించాలని మంత్రి ప్రతిపాదించారు.ఇక, బ్యారేజీ నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు కాగా, గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించేలా ప్రాజెక్టును రూపొందించారు. ఛత్తీస్గఢ్ నుంచి చీూజ లేకపోవడంతో పాటు అంతర్రాష్ట్ర అంశాల పరిశీలన పెండింగ్లో ఉంది. బ్యాక్వాటర్ ప్రభావంపై అధ్యయనం కోసం ఛత్తీస్గఢ్కు ఇప్పటికే రూ.9.883 కోట్లు చెల్లించింది. రైతులకు సాగునీరు అందించేందుకు రెండు రాష్ట్రాల సహకారంతో సమస్య పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# కేసీఆర్ చాలా మంచోడు



**హైదరాబాద్:**మంత్రివర్గం నుంచి బర్తరఫ్కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్పై, పార్టీ అంతర్గత పరిణామా లపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.గతంలో బీఆర్ఎస్లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేసినన్ని రోజులు కేసీఆర్తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరిం పజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్కు గుడ్బై చెప్పి... బీఆర్ఎస్లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

## తెలంగాణలో ఘనంగా
# కృష్ణాష్టమి వేడుకలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 4:** రాష్ట్ర వ్యాప్తంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇస్కాన్కిటకిటలాడుతున్నాయి. కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఆలయాలను పుష్పాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈరోజు(శుక్రవారం) తెల్లవారుజాము నుంచే వేణుగోపాలుడి ఆలయాలకు భక్తులు క్యూకట్టారు. ఆ మాధవుడి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉట్టికొట్టిసంబరాలుచేసుకుంటున్నారు. శ్రీకృష్ణ జన్మష్టమి సందర్భంగా అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ భక్తులతో కిటకిటలాడుతోంది. దర్శనం కోసం నగరం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. జన్మాష్టమిని పురస్కరించుకుని ఇస్కాన్ ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భక్తుల కోసం ప్రత్యేక దర్శనం, క్యూలైన్ను ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజనలు, కీర్తనలతో ఇస్కాన్ ఆలయం మార్మోగుతోంది.మల్లన్న ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలుసిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి ఆలయంలో యాదవ పూజారుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యాదవ సంప్రదాయం ప్రకారం స్వామివారికి యాదవులు పట్టువస్త్రాలను సమర్పించారు. శ్రీకృష్ణ, గొల్లభామ వేషధారణలో యాదవ పూజారులు ఉట్టి కొట్టారు. ఆలయ పురవీధుల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

## పీఆర్సీ, కరవు భత్యం తదితర అంశాలపై
# చర్చించనున్న సీఎం

● ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు రేపు కీలక భేటీ

● నిన్న చంద్రబాబును కలిసిన ఏపీ జేఏసీ

● ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ముఖ్యమంత్రి




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్లోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాల యంలో రేపు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కొత్త పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) ఏర్పాటు, పెండింగ్లో ఉన్న పీఆర్సీ అమలుతో పాటు కరవు భత్యం బకాయిలు తదితర కీలక అంశాలపై ఈ భేటీలో సమగ్రంగా చర్చించనున్నారు. నిన్న సచివాలయంలో ఏపీ జేఏసీ నాయకులు ఎ. విద్యా సాగర్, డీవీ రమణ, భారతీ ప్రసాద్ తదితరులు సీఎం చంద్రబాబును కలిశారు. ఉద్యోగ వర్గాల్లో నెలకొన్న ఆందోళనలను, ఆర్థికేతర సదుపాయాల పెండింగ్ అంశాలను విద్యాసాగర్ సీఎంకు వివరించి, తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందో స్పష్టం చేశారు.

తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగులకు అందాల్సిన న్యాయమైన ప్రయోజనాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా చర్చలు జరుపుతున్న తరుణంలో, ఉద్యోగ సంఘాలు తొందర పడి ఆందోళన బాట పట్టడంపై సీఎం చంద్రబాబు కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సమగ్ర చర్చల వేదిక అందుబాటులో ఉన్నప్పుడు కొద్దిగా ఓర్పు వహించాలని ఆయన కోరారు. ముఖ్య మంత్రితో భేటీపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ జేఏసీ నేతలు... ప్రభుత్వం వైపు నుంచి సానుకూల చర్చల ప్రక్రియను స్వాగతిస్తున్నామని, సీఎం స్థాయిలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# ఆర్టీసీకి కాసుల పంట


**రాఖీ రద్దీతో వరంగల్ రీజియన్కు రూ.17.10 కోట్ల ఆదాయం**




**హనుమకొండ:** రాఖీ పండుగ వరంగల్ రీజియన్ ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించింది. పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీ పెరగడంతో ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను పెద్ద సంఖ్యలో నడిపింది. ఆగస్టు 26 నుంచి 31 వరకు ఆరు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక రవాణా ద్వారా వరంగల్ రీజియన్ పరిధిలోని 9 డిపోలను కలిపి రూ.17కోట్ల 10లక్షల 61వేయి 98 ఆదాయాన్ని ఆర్జించాయి. ఆరు రోజుల్లో మొత్తం బస్సులు 24,99,032 కిలోమీటర్లు తిరిగినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. రాఖీ పండుగకు ముందు నుంచే ప్రయాణికుల రద్దీని అంచనా వేసిన అధికారులు అం దుకు అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచడంతో ఆదాయం గణనీయంగా పెరిగినట్లు తెలిపారు.రాఖీరద్దీని సొమ్ము చేసుకోవడంలో వరంగల్-2 డిపో ముందంజలో నిలిచింది. ఆరు రోజుల వ్యవధిలో వరంగల్-2 డిపో బస్సులు 3లక్షల 84వేల 841 కిలోమీటర్లు ప్రయాణించి రూ.2కోట్ల 58లక్షల 56వేల 976 ఆదాయాన్ని సాధించాయి. మొత్తం రీజియన్ ఆదాయంలో అత్యధిక వాటాను ఈ డిపోనే నమోదుచేసింది.

# కూకట్పల్లి శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం సుమారుగా 1980వ సంవత్సరంలో (46 ఏళ్ల క్రితం) ఈ పవిత్ర క్షేత్రాన్ని పూజ్య శ్రీ శ్రీ శ్రీ పుల్లూరు నారాయణదాసు ప్రతిష్ఠించారు.









**(ప్రజావాణి) సెప్టెంబర్ 4 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి (వివేక్‌నగర్/బాలాజీనగర్) జాతీయ రహదారికి సమీపంలోస్థాపన: ఈ సువిశాలమైన ఆలయాన్ని సుమారు 46 ఏళ్ల క్రితం (దాదాపు 1980వ దశాబ్దంలో) పూజ్య శ్రీ శ్రీ శ్రీ పుల్లూరు నారాయణదాసు ప్రతిష్ఠించారు. ప్రాచీన నేపథ్యం: ఈ ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ పశుపతినాథ్ స్వామి వారి ఉపాలయం దాదాపు 400 సంవత్సరాల నాటి చరిత్ర కలిగి ఉందని, ఇక్కడ స్వామివారు శతాబ్దాలుగా పూజలందుకుంటున్నారని స్థానిక ప్రతీతి శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం అత్యంత మహిమాన్వితమైన మరియు విశిష్టమైన ఆధ్యాత్మిక క్షేత్రం. భారతదేశంలోని 12 పవిత్ర జ్యోతిర్లింగాలను మరియు అమ్మవారిని ఒకే చోట దర్శించుకునే అరుదైన అవకాశం ఈ ఆలయం కల్పిస్తుంది. ఈ ఆలయ ప్రధాన విశిష్టతలు క్రింది విధంగా ఉన్నాయి: 1. ఒకే చోట ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనంఈ ఆలయం యొక్క అత్యంత ప్రధానమైన ప్రత్యేకత ఏమిటంటే, దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న 12 జ్యోతిర్లింగాల నమూనాలను (ప్రతికృతులను) ఒకే ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించారు. సాధారణంగా జీవితకాలంలో 12 జ్యోతిర్లింగాలను వేర్వేరు రాష్ట్రాలకు వెళ్లి దర్శించుకోవడం అందరికీ సాధ్యం కాదు. కానీ, ఈ క్షేత్రానికి వస్తే సోమనాథ్, మల్లికార్జున, మహాకాళేశ్వర, ఓంకారేశ్వర, కేదారనాథ్, భీమశంకర్, కాశీ విశ్వనాథ్, త్రయంబకేశ్వర్, వైద్యనాథ్, నాగేశ్వర్, రామేశ్వర్, ఘృష్ణేశ్వర్ వంటి 12 జ్యోతిర్లింగాల దివ్య దర్శనం ఒకేసారి లభిస్తుంది. 2. నలభై ఏళ్లకు పైగా చరిత్రఈ ఆలయానికి దాదాపు 43 సంవత్సరాలకు పైగా సుదీర్ఘమైన చరిత్ర ఉంది. సువిశాలమైన సుమారు ఒక ఎకరం స్థలంలో ఈ దేవాలయం భక్తుల నిలువెల్లా ఆధ్యాత్మికతను నింపుతూ అలరారుతోంది. ఇటీవలి కాలంలో ఆలయ విస్తరణలో భాగంగా గంభీరమైన రాజగోపురం మరియు కాలభైరవ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపనలు కూడా జరిగాయి 3. భువనేశ్వరి అమ్మవారి దివ్య సన్నిధిపరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలతో పాటు, ఇక్కడ కొలువై ఉన్న శ్రీ భువనేశ్వరి దేవి (దశమహావిద్యలలో నాల్గవ శక్తి రూపం) భక్తుల కోర్కెలను తీర్చే కల్పవల్లిగా పూజలందుకుంటోంది. శివ-శక్తుల కలయికగా ఈ క్షేత్రం విరాజిల్లుతోంది. ప్రత్యేక పూజలు - దోష నివారణలునిత్య అభిషేకాలు: ఆలయంలో ప్రతిరోజూ ఉదయం వేళల్లో జ్యోతిర్లింగాలకు ప్రత్యేక రుద్రాభిషేకాలు, అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. కార్తీక మాసం మహాశివరాత్రి: కార్తీక మాసంలో జరిగే లక్షదీపోత్సవాలు, సోమవారాల ప్రత్యేక పూజలు మరియు మహాశివరాత్రి పర్వదినాన జరిగే కోటిలింగార్చనలు, ప్రత్యేక హోమాలు ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. శివరాత్రి రోజున ఈ ఆలయం భక్తులతో కిక్కిరిసిపోతుంది. ఇక్కడి జ్యోతిర్లింగాలను దర్శించుకోవడం వల్ల జాతకంలోని నవగ్రహ దోషాలు, అకాల మృత్యు భయాలు తొలగిపోయి, మానసిక ప్రశాంతత లభిస్తుందని భక్తుల నమ్మకం. నిరంతర అన్నదానం: పూజ్య నారాయణదాసు కేవలం ఆలయ స్థాపనకే పరిమితం కాకుండా, ఇక్కడికి వచ్చే భక్తుల కోసం నిరంతర అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి గొప్ప అన్నదాతగా పేరుగాంచారు. ఇప్పటికీ ఆయన స్మారకార్థం ఆలయంలో వివిధ సేవా కార్యక్రమాలు మరియు అన్నదానాలు నిర్వహిస్తూ ఉంటారు. ప్రస్తుత వైభవం: ఆయన సంకల్పంతో వెలసిన ఈ క్షేత్రం ప్రస్తుతం ఎంతో అభివృద్ధి చెందింది. ఇటీవలి కాలంలో ఆలయ విస్తరణలో భాగంగా రాజగోపురం, కాలభైరవ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన వంటి కార్యక్రమాలు కూడా వైభవంగా జరిగాయి. ఇతర ప్రముఖ ఆలయాలతో అనుబంధంపుల్లూరు నారాయణదాసు గారు కేవలం కూకట్‌పల్లి శివాలయమే కాకుండా, హైదరాబాద్‌లోని ఇతర ప్రతిష్టాత్మక ఆలయాల నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించారు. ఉదాహరణకు, హైదరాబాద్‌లోని ప్రసిద్ధ కాంచీ కామకోటి పీఠం పరిధిలోకి వచ్చే అష్టలక్ష్మి దేవాలయం నిర్మాణ సమయంలో ఏర్పడిన కమిటీకి ఆయన గౌరవాధ్యక్షులుగా వ్యవహరించి తన సేవలను అందించారు. ఆరాధనోత్సవాలుప్రతి సంవత్సరం మార్చి నెలలో పూజ్య శ్రీ శ్రీ శ్రీ పుల్లూరు నారాయణదాసు గారి ఆరాధనోత్సవాలను కూకట్‌పల్లి ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానంలో భక్తులు, ఆలయ కమిటీ వారు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు మరియు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. నూతనంగా రాతితో నిర్మించిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంపంచముఖ పశుపతినాథ్ స్వామినవగ్రహాల ఆలయంశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంప్రాచీన నాగేంద్ర స్వామి ఆలయం.

విశాఖపట్నం కొత్తపెంట గ్రామంలోని ఆశ్రమానికి చెందిన పుల్లూరు నారాయదాసు అనే స్వామీజీ స్వప్నంలో ఇక్కడి పశు కూకట్పల్లిలో భువనేశ్వరి దేవస్థానం ప్రత్యేకం రాజగోపురం, కాలభైరవ విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు నేటి నుంచి స్వామి కనిపించడం.. అక్కడి నుంచి ఆయన 60 ఏళ్ల క్రితం ఇక్కడికి రావడం.. ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు స్థలాన్ని సేకరించినట్లు పూర్వీకుల మాట. అదే సమయంలో బహు అరుదుగా కనిపించే బ్రహ్మతో కలిపి విష్ణువు, మహేశ్వరు మాధవరం కృష్ణారావు చేయూత అందించడంతో, ఆలయ మాజీ చైర్మన్ నాయినేని సూర్యారావు నేర్పు త్వంలో దాతలతో కలిసి రూ. కోటితో ఆలయ రాజ గోపురం, కాలభైరవ మందిరం నూతనంగా నిర్మించారు. మంగళవారం నుంచి రాజగోపుర శిఖర ప్రతిష్ఠ, కాలభైరవస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ ఉత్స వాలు ప్రారంభం అయ్యాయి.

# కూకట్పల్లి: బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మొలుగు ఆనందరావు కూకట్పల్లి ప్రజలందరికీ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

**కూకట్పల్లి (ప్రజావాణి) సెప్టెంబర్ 4 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**

ఈ సందర్భంగా ఆయన ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం మరియు సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. మొలుగు ఆనందరావు తన పార్టీ తరఫున ప్రజలతో కలిసి ముందడుగు వేస్తున్నట్టు పేర్కొన్నారు. కృష్ణాష్టమి (శ్రీ కృష్ణ జన్మాష్టమి) అనేది హిందూ ఇతిహాసాల ప్రకారం శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారమైన శ్రీకృష్ణుడి జన్మదిన వేడుక. లోకాన్ని అధర్మం నుంచి కాపాడి, ధర్మాన్ని రక్షించడానికి శ్రావణ మాసంలో బహుళ పక్ష అష్టమి తిథి, రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణ భగవానుడు అర్ధరాత్రి వేళ జన్మించాడు. ఈ పండుగను జన్మాష్టమి, గోకులాష్టమి లేదా అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు. కృష్ణాష్టమి విశిష్టత ఓ పూజా విధానంఅర్ధరాత్రి పూజ: శ్రీకృష్ణుడు అర్ధరాత్రి



జన్మించినందున భక్తులు ఆ సమయం వరకు ఉపవాసం ఉండి, రాత్రి వేళలోనే స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తారు. పూజా ముహూర్తం సెప్టెంబర్ 4వ తేదీ రాత్రి 11:57 గంటలకు ప్రారంభమై, సెప్టెంబర్ 5వ తేదీ తెల్లవారుజామున 12:43 గంటల వరకు ఉంటుంది. బాలకృష్ణుని ఆరాధన: ఈ రోజున ఇళ్లలో బాలకృష్ణుని విగ్రహాలను ఉయ్యాలలో ఉంచి పూజిస్తారు. స్వామి మన ఇంట్లోకి వస్తున్నట్లుగా భావిస్తూ వాకిలి నుండి పూజా గది వరకు చిన్నారి కృష్ణుడి పాదాలను ముగ్గులతో చిత్రీకరిస్తారు. నైవేద్యాలు: కృష్ణుడికి అత్యంత ప్రీతిపాత్రమైన వెన్న, మీగడ, పాలు, అటుకులు, మరియు వివిధ రకాల పిండివంటలను నైవేద్యంగా సమర్పిస్తారు. కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా కాయం చూర్ణాన్ని నివేదించడం ఆనవాయితీ.

# కాంగ్రెస్ హామీలపై బెజ్జంకి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నిరసన

## - లబ్ధిదారుల ఆవేదన

**బెజ్జంకి, సెప్టెంబర్ 4 (ప్రజావాణి)**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ బెజ్జంకి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక పెన్షన్లు, మహిళల ఆర్థిక సహాయం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని నాయకులు తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధులు, వితంతువుల ఆసరా పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా పెంచలేదని, పెన్షన్ లబ్ధిదారులకు ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది అర్హులు కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదని విమర్శించారు. పెన్షన్లు పెంచే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

పెన్షన్ లబ్ధిదారులు మాట్లాడుతూ.. 100 రోజుల్లో పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు పెంచలేదని, అలాగే ఒంటరి మహిళలకు పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు



చేయడం లేదని ఆరోపించారు. పెన్షన్లు పెంచకపోతే బీఆర్ఎస్‌తో కలిసి పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు బొల్లం శ్రీధర్ పెద్దన్న, ఎర్రవెల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, కచ్చు రాజయ్య, చేలుకల తిరుపతి రెడ్డి, కర్రావుల మల్లేశం, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎలా శేఖర్ బాబు, ఉప సర్పంచులు దీటి బాల నర్సు, దూమాల మహేష్, వార్డు సభ్యులు తిప్పరపు మహేష్, మాజీ దేవస్థానం చైర్మన్ బండారి రాములు, పట్టణ అధ్యక్షుడు వంగల నరేష్, అయిలేని నర్సింహారెడ్డి, కొరివి తిరుపతి, పెన్షన్ లబ్ధిదారులు పొట్లపెల్లి దుర్గయ్య, బోనగిరి మల్లయ్య, అంతగిరి మల్లయ్య, లచ్చవ్వ, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ల కు దరఖాస్తు.

**.... 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి.**
**... షాబాద్ ఎంపీడీవో అపర్ణ వెల్లడి.**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో. సెప్టెంబర్ 4. ప్రజావాణి.** ప్రభుత్వ ఆదేశాల అనుసారం ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం కింద అర్హులైన షాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాల బీసీ మహిళల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో అపర్ణ ఒక ప్రకటన తెలిపారు. బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందిందెందుకు ఈ పథకం ద్వారా కుట్టు మిషన్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత ఉన్న మహిళలు ఆన్లైన్లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ నెల 15వ తేదీలోపు ఆన్లైన్లో దరఖాస్తుకు చివరి తేదీ అని స్పష్టం చేశారు. అర్హులైన మహిళలు గడువు తేదీ లోపు దరఖాస్తు చేసుకొని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి ఇవ్వాలని షాబాద్ మండల అభివృద్ధి అధికారి అపర్ణ ఒక ప్రకటనలోపేర్కొన్నారు.



# బెల్ట్ షాపుపై మద్దూరు పోలీసుల దాడులు

- 9వేల706 రూపాయల విలువ గల మద్యం స్వాధీనం
- విచ్చల విడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు
- మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసిఫ్




**మద్దూరు సెప్టెంబర్4, ప్రజా వాణి**

మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలోనీ ప్రభుత్వ అనుమతి లేకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న ఓ బెల్ట్ షాపుపై నమ్మదగిన సమాచారం మేరకు మద్దూరు పోలీసులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ ఆధ్వర్యంలో కొనసాగిన దాడుల్లో బ్లూ కోర్ట్స్ పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించగా సదరు బెల్ట్ షాపులో 13.8835లీటర్లు,9వేల7 వందల రూపాయల విలువ కలిగిన వివిధ రకాల బీరుసీసాలు,మద్యం సీసాలు, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ తెలిపారు. చట్ట రీత్యా చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా విచ్చల విడిగా అధిక ధరలకు బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పి.ఆర్.టి.యు. తెలంగాణ మద్దూర్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షులుగా కామిడి శ్రీనివాస్ రెడ్డి**
**ప్రధాన కార్యదర్శిగా చల్ల కరుణాకర్**



**మద్దూరు సెప్టెంబర్4, ప్రజా వాణి,**

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పి అర్ టి యు టి ఎస్) మద్దూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

నూతన కార్యవర్గ సభ్యులు: అధ్యక్షులుగా కామిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చల్ల కరుణాకర్, అసోసియేట్ అధ్యక్షులుగా మహమ్మద్ ఇంతియాజ్ మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు,ఎం.రజిత ఉపాధ్యక్షులుగా బి.రమేష్ మహిళా ఉపాధ్యక్షురాలుగా వనజ, కార్యదర్శిగా కొండ వెంకటరాజం మహిళా కార్యదర్శిగా బి.భార్గవి ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బాధ్యులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన సంఘ నాయకులకు, ఉపాధ్యాయ మిత్రులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి,అదరాసు శశిధర్ శర్మ స్టేట్ అసోసియేట్ యాస లక్ష్మణ్, మద్దూరు మండల రాష్ట్ర అసోసియేట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి వై, రవి కనక చంద్రారెడ్డి, జిల్లా అసోసియేట్ నవీన్, స్లీవా రెడ్డి, విష్ణు మరియు మండల ప్రాథమిక సభ్యులు పలువురు ఉపాధ్యాయులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com